నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

శనివారం 28 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 28, 2023 | ADILABAD | పేజీలు : 12 PAGES

# జనరంజకంగా సీఎం కేసీఆర్ పాలన

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పేదలకు వరం
- కాంగ్రెస్ రైతు వ్యతిరేకి, బీజేపీది మతతత్వ ధోరణి
- ఆ రెండు పార్టీలను ప్రజలు నమ్మరు
- మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి
- నిర్మల్‌లో ఇంటింటా ప్రచారం

..4లో



నిర్మల్ అర్బన్ : ప్రచారంలో భాగంగా మ్యానిఫెస్టోను ఓటరుకు అందజేస్తున్న మంత్రి అల్లోల



# 'హస్త'వ్యస్తం

## ఉమ్మడి ఆదిలాబాద్‌లో 9 స్థానాలకు అభ్యర్థుల ప్రకటన

- మొన్న మూడు, నిన్న ఆరు స్థానాలు..
- చెన్నూర్ నియోజకవర్గం సీపీఐకే..?
- నిరాశలో మిగిలిన ఆశావహులు
- అంతర్గత కుమ్ములాటలతో పరిస్థితి అగమ్యగోచరం
- బీఆర్ఎస్ గెలుపు ఖాయమైందంటున్న ప్రజలు

IV

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో** కాంగ్రెస్ పార్టీ పరిస్థితి 'హస్త'వ్యస్తంగా మారింది. మొదటి, రెండు విడుతల్లో విడుదల చేసిన జాబితాలో 9 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయగా, అసమ్మతి సెగలతో అట్టుడికిపోతున్నది. ఆయాచోట్ల టికెట్లు ఆశించిన వారికి హ్యాండివ్వగా, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని జనాల్లోకి వెళ్తామంటూ వారంతా వాపోతున్నట్లు తెలుస్తున్నది. ఉన్నఫలంగా వీరెవరూ పార్టీకి సహకరించే అవకాశం లేదు. ఇక పొత్తుల్లో భాగంగా చెన్నూర్ టికెట్‌ను సీపీఐకి కేటాయించగా, ఇక్కడ బీఆర్ఎస్ గెలుపు నల్లేరుమీద నడక కానున్నది. ఇక మిగతా చోట్ల అంతర్గత కుమ్ములాటలతో ఆ పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా మారగా, 'కారు' గెలుపు దాదాపు ఖాయమైందన్న అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతున్నది.

*- మంచిర్యాల, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

# నేడు ఆదిలాబాద్‌కు హరీశ్‌రావు

- ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్న మంత్రి
- ఉట్నూర్, ఆదిలాబాద్‌లో బహిరంగ సభలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన బీఆర్ఎస్ అభ్యర్థులు
- భారీ జనసమీకరణపై దృష్టి
- శ్రేణుల్లో మరింత జోష్

.. 4లో



ఆదిలాబాద్‌లో డైట్ కళాశాల మైదానంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార సభ ఏర్పాట్లు



మంత్రి హరీశ్ రావు

**ఆదిలాబాద్ జిల్లాలో** రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి టీ హరీశ్‌రావు శనివారం పర్యటించనున్నారు.రెండు చోట్ల జరిగే బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార సభల్లో ఆయన పాల్గొననున్నారు. ఉట్నూర్‌లో ఉదయం 10 గంటలకు, ఆదిలాబాద్‌లో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించే బహిరంగ సభలకు హాజరవుతారు. పదేళ్లలో చేసిన అభివృద్ధితో పాటు పార్టీ మ్యానిఫెస్టోపై మాట్లాడనున్నారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల అభ్యర్థులు జోగు రామన్న, అనిల్ జాదవ్, జాన్సన్ నాయక్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. పెద్ద ఎత్తున జనసమీకరణ చేసి సభ విజయవంతం చేయడం ద్వారా శ్రేణుల్లో జోష్ నింపే ప్రయత్నం చేస్తున్నారు.

*- ఆదిలాబాద్, అక్టోబర్ 27 ( నమస్తే తెలంగాణ)*



# కమలంలో కల్లోలం

## నిర్మల్ జిల్లాలో బీజేపీకి బీటలు

- ఫస్ట్ లిస్టుతో మొదలైన అసంతృప్త జ్వాలలు
- వలస నేతలకు పెద్దపీటతో శ్రేణుల్లో అసంతృప్తి
- మూడు నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారికే టికెట్లు
- పార్టీకి జిల్లా అధ్యక్షురాలి రాజీనామా
- ముథోల్ అభ్యర్థిని ఓడిస్తానని శపథం
- ఖానాపూర్‌లోనూ ఇదే పరిస్థితి
- తలలు పట్టుకుంటున్న నేతలు, అయోమయంలో శ్రేణులు

..2లో

**నిర్మల్ జిల్లా బీజేపీలో** కల్లోలం రేగింది. మొదటి జాబితా విడుదల కాగానే మూడు నియోజకవర్గాల్లో అసంతృప్తి జ్వాల మొదలైంది. మొదటి నుంచి కష్టపడిన వారికి కాకుండా వలస నేతలకు టికెట్లు ఇవ్వడం మంట పెట్టింది. ముథోల్ టికెట్ ఆశించిన పార్టీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి ఇప్పటికే రాజీనామా చేయగా, ఖానాపూర్ నుంచి ఆశించిన పెంబి జడ్పీటీసీ భూక్యా జానుబాయి కూడా అదే బాటలో నడవనున్నట్లు తెలుస్తున్నది. పార్టీని నమ్ముకున్నందుకు తమను నట్టేటా ముంచిందని, ఈ అభ్యర్థులను ఓడించేందుకు పని చేస్తామని వారిద్దరూ స్పష్టం చేయడం ఆయా నియోజకవర్గాల్లో చర్చనీయాంశమైంది. దీంతో ఎవరితో కలిసి నడవాలో తెలియక కార్యకర్తల్లో అయోమయం నెలకొంది. నిర్మల్ నియోజకవర్గంలోనూ ఇదే పరిస్థితి తయారైంది.

*- నిర్మల్, అక్టోబర్ 27(నమస్తే తెలంగాణ)*



# పోరుగడ్డలో ప్రగతి పరుగులు

IV

### పదేళ్లలో జోడేఘాట్ రూపురేఖలు మార్చిన తెలంగాణ ప్రభుత్వం

- స్వరాష్ట్రంలో ఆదివాసుల ఆశయాలు సాకారం
- బాబేఝరికి సోలార్ వెలుగులు
- రూ. 25 కోట్లతో భీం స్మారక చిహ్నం, మ్యూజియం
- నేడు కుమ్రం భీం వర్ధంతి
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రజా దర్బార్ రద్దు

**కుమ్రం భీం పురిటిగడ్డ జోడేఘాట్** స్వరాష్ట్రంలో ప్రగతి బాట పట్టింది. సమైక్య పాలకుల పట్టింపులేని తనంతో అభివృద్ధికి నోచుకోని పోరుపల్లెలు.. నేడు బీఆర్ఎస్ సర్కారు ప్రత్యేక చొరవతో రూపురేఖలు మార్చుకొని ఆదర్శంగా నిలుస్తున్నాయి. 2014లో వీరుడి వర్ధంతికి హాజరైన సీఎం కేసీఆర్.. జోడెఘాట్ సాక్షిగా ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేర్చగా, గిరిజనుల కలలు సాకారమయ్యాయి. అడవిబిడ్డలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, పోడు పట్టాలందించగా దశాబ్దాల సమస్యలు తొలగిపోయాయి. రూ. 15.70 కోట్లతో హట్టి నుంచి డబుల్ రోడ్డు నిర్మించగా, 'దారి'ద్ర్యం పోయి రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. రూ. 25 కోట్లతో స్మారక చిహ్నంతో పాటు మ్యూజియం నిర్మించగా, పర్యాటకు లను ఆకట్టుకుంటున్నాయి. నేడు కుమ్రం భీం వర్ధంతి సందర్భంగా 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనం..

*- కుమ్రం భీం ఆసిఫాబాద్(నమస్తే తెలంగాణ)/కెరమెరి, అక్టోబర్ 27*